క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



పాతపట్నంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్

పాతపట్నం: ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్ అన్నారు. పాతపట్నం దువ్వారివీధిలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గొడవలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని బడ్డుమర్రి, సింగుపురం, గంగువాడ, గురండి గ్రామాల్లో పోలీసు కవాత్ నిర్వహించామని ఎస్‌ఐ తెలిపారు. పోలీసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఫ్లాగ్‌మార్చ్



కొల్లివలసలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

బూర్జ: మండలంలోని కొల్లివలస, తోటవాడ, అయ్యవారిపేట, అన్నంపేట, తిమడాం, సింగన్నపాలెం గ్రామాల్లో స్థానిక ఎస్‌ఐ జి.వి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు శుక్రవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాల్లో గల ప్రధాన వీధుల్లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శాంతిభద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రజలకు అప్రమత్తం చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలియజేశారు. తగాదాలు, కొట్లాటకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

అభివృద్ధే గెలిపిస్తుంది

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పాతపట్నం నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి సాధించాం. కొన్ని దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక నిధులు తీసుకుని వచ్చి వాటిని పరిష్కరించాను. వచ్చే ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు మరోసారి గెలిపిస్తే శాశ్వతంగా నిలిచిపోయే అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాను. 2014లో జగనన్న ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేసి ఓటమి చెందాను. 2016 మే నెలలో పాతపట్నం నియోజకవర్గంలో అడుగుపెట్టిన తరువాత తనను ఇక్కడి ప్రజలు ఎంతగానో ఆదరించారు. వారి ఇంటి బిడ్డలా అక్కున చేర్చుకుని 2019 ఎన్నికల్లో గెలిపించారు. వారి రుణం తీర్చుకునేందుకు ఎంతో అభివృద్ధి చేశాను. మరో అవకాశం ఇస్తే శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నానని పాతపట్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి శాంతి తన మనసులో మాటను 'సాక్షి' ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

- ఎల్.ఎన్.పేట

- జగనన్న సహకారంతో ఎంతో ప్రగతి సాధించాం
- పాతపట్నం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి
- భారీ మెజార్టీతో విజయం సాధిస్తాను
- 'సాక్షి' ఇంటర్వ్యూలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి





సాక్షి: నియోజకవర్గం ప్రజలతో ఎలా మమేకమయ్యారు?

రెడ్డి శాంతి: వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కలమట వెంకటరమణ 2016లో పార్టీ ఫిరాయించారు. అప్పట్లో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం పాతపట్నం నియోజకవర్గంలో అడుగుపెట్టాను. ఐదు మండలాల్లోని అన్ని గ్రామాల్లోనూ పర్యటించాను. ప్రజలను కలిసి గ్రామాల్లోని సమస్యలను తెలుసుకున్నాను. గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రజలు వారి ఇంటి ఆడబిడ్డ వచ్చినట్లు నన్ను ఎంతగానో ఆదరించారు. మా ఇంటి ఆడపిల్లవు నువ్వమ్మా అని పిలిచి నన్ను ఎంతగానో ఆశీర్వదించి 2019 ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించారు. పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను.

'సాక్షి': నియోజకవర్గంలో మీరు గుర్తించిన ప్రధాన సమస్యలు ఏమిటి?

రెడ్డి శాంతి: పాతపట్నం నియోజకవర్గంలో ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు గిరిజనులు పోడు పంటలు పండిస్తారు. రైతులకు సాగునీరు అందించేందుకు వంశధార నది ఉంది. నది నుంచి సాగునీరు అందేలా రూ.175 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు జరుగుతున్నాయి, గిరిజనులు పండించే పోడు పంటలు మార్కెట్‌కు తెచ్చి అమ్ముకునేందుకు వీలుగా పలు గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాం. వంశధార నిర్వాసితులకు చంద్రబాబు ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. వారికి ప్రత్యేక ప్యాకేజీ కోసం జగనన్న ప్రభుత్వం రూ.216.72 కోట్లు నిధులు అందించారు.

'సాక్షి': వైఎస్సార్‌సీపీ హామీలపై మీ స్పందన ఏమిటి?

రెడ్డి శాంతి: జగనన్న ఏదైనా చెప్పారంటే అది చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఉంది. గత ఎన్నికల ముందు, పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం 99 శాతం హామీలను అమలు చేశారు. ప్రజలంతా చంద్రబాబు కంటే జగనన్న మంచి నాయకుడని నమ్ముతున్నారు. 2024 ఎన్నికల సందర్భంగా జగనన్నపై ప్రజల్లో ఎంతో విశ్వాసం పెరిగింది. పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. వారి ఇబ్బందులు తొలగించేందుకు నవరత్నాల పేరతో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారు. అర్హత ఉంటే ప్రజల ఇంటివద్దకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. జగనన్న తెచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజల్లో నమ్మకం పెరిగింది. మాట ఇస్తే కట్టుబడతారనే నమ్మకం ఉంది.

'సాక్షి': ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులేమిటి?

రెడ్డి శాంతి: నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాను. ఉద్దానంతోపాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలకు వంశధార నుంచి తాగునీరు అందించేందుకు సీఎం జగన్ దృష్టికి సమస్య తీసుకుని వెళ్లి రూ.265 కోట్లు నిధులు తెచ్చాను. ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు, రైతులు ఎదురు చూస్తున్న పాతపట్నం మండలంలోని మహేంద్రతనయ నదిపై రూ.9 కోట్లతో కాగువాడ–రొమదల వద్ద వంతెన, రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేశాం. 27 గ్రామాలకు ఈ వంతెన ఎంతగానో ఉపయోడపతుంది. మెళియాపుట్టి మండలంలోని అత్యంత ఎత్తులో గిరిశిఖరాన ఉన్న కేరాసింగి, కేరాసింగి గూడ, చందనగిరి, హడ్డివాడ తదితర గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాం. కొత్తూరు, ఎల్.ఎన్.పేట మండలాల్లో రెండు కొత్త ప్రభుత్వ ఆస్పత్రులు తెచ్చాను.

'సాక్షి': రానున్న ఐదేళ్లలో చేయాలనుకున్న అభివృద్ధి ఏమిటి

రెడ్డి శాంతి: రైతులు పండించే అనేక పంటలకు విలువను పెంచి రైతులే అమ్ముకునేలా ఆసక్తి ఉన్న యువతీయువకులతో ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాను. వంశధార రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాను. గిరిజన గ్రామాల అభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారిస్తాను. మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటుపై జగనన్నను ఒప్పిస్తాను. ఇప్పటికే జరుగుతున్న వంశధార తాగు నీటి ప్రాజెక్టు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాను. రాన్నున్న ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తాను.

సాక్షి: మీ విజయానికి వ్యూహాలు ఏమిటి?

రెడ్డి శాంతి: విజయానికి ప్రత్యేక వ్యూహాలు ఏమీ లేవు. జగనన్న మంజూరు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామ సచివాలయ పరిపాలనను ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారు. ఇవే ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి పునాదిగా చెప్పుకోవచ్చు. చంద్రబాబు ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను, లబ్ధిదారులను ఎంతో క్షోభకు గురి చేసింది. జగనన్న ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను తీసుకుని వచ్చి లబ్ధిదారుల ఇంటి వద్దకు ప్రభుత్వ పథకాలు అందించింది.

ఓటమి భయంతోనే మహిళలపై దాడులు

పొందూరు: ఓటమి భయంతోనే మహిళలపై కూటమి నాయకులు దాడులు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శి కూన రమణమ్మ అన్నారు. రాపాక జంక్షన్‌లో విలేకరులతో మాట్లాడారు. కూటమికి గెలిచే సత్తా లేదన్నారు. మహిళ ఓట్లు వైఎస్సార్‌సీపీ పడకుండా ఉండేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే మహిళలపై దాడులు చేయడం, భయభ్రాంతులకు గురుచేయడం చేస్తున్నారన్నారు. హోం మంత్రి తానేటి వనిత ఇంటి మీద దాడ చేయడం, మాచర్ల ఎమ్మెల్యే సతీమణిపై దాడి చేశారన్నారు. అంతటి స్థాయిలో ఉన్నవారిని భయభ్రాంతులకు గురిచేస్తే సామాన్య మహిళలు ఓటు వేయడానికి రారనే కుటిల ఆలోచనలు కూటమి నాయకులు చేస్తున్నారన్నారు. మహిళలంతా ఇటువంటి పరిణామాలను తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉండాలని, సీఎం జగన్‌మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు.

ఓటు హక్కుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏపీఓ సురేష్

పాతపట్నం: ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీఎం, ఏపీఓ ఎం.మనోరత్నం, సురేష్ అన్నారు. పాతపట్నంలోని నీలమణి అమ్మవారి ఆలయం సమీపంలో ఉపాధి హామీ పని చేస్తున్న వేతనదారులకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం అవగాహన నిర్వహించారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు. సీసీఎస్‌లు మీనాక్షి, ఎ.అప్పలస్వామి, డి.శ్రీధర్, రాజేశ్వరి, కామేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం



కొత్తూరు: మదనాపురంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న సర్పంచ్ కొంచాడ వెంకటరమణ, నాయకులు

ప్రచార పర్వం

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. శుక్రవారం చేపట్టిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పలుచోట్ల బైక్ ర్యాలీలు నిర్వహించారు.

- సాక్షి నెట్‌వర్క్



మెళియాపుట్టి: మెళియాపుట్టిలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి: ఎగువ వీధిలో ఎమ్మెల్యే రెడ్డి శాంతిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు



సరుబుజ్జిలి: కొత్తకోట పెద్ద చెరువు వద్ద ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: మెట్టూరు బిట్టు-1 ఆర్ఆర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు



ఆమదాలవలస: పార్వతీశ్వరునిపేట ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్



ఆమదాలవలస రూరల్: నెల్లిమెట్టలో ప్రచారం నిర్వహిస్తున్న మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి



హిరమండలం: ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: అయ్యవారిపేట ప్రచారంలో పాల్గొన్న మహిళలు



బూర్జ: అన్నంపేటలో తమ్మినేని సీతారాం నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న మహిళలు



సరుబుజ్జిలి: కొండ్రగూడలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



పొందూరు: వీఆర్‌గూడెం రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం



కొత్తూరు: కారిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ



ఎల్.ఎన్.పేట: ఉపాధి హామీ వేతనదారులతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: మెట్టక్కివలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు



బూర్జ: ఓ.వి.పేటలో ఉపాధి వేతనదారులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పొందూరు: వీఆర్‌గూడెంలో రోడ్‌షో నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం, పార్టీ శ్రేణులు



బూర్జ: అయ్యవారిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



పాతపట్నం: కొరసవాడ రోడ్‌షోలో అభివాదం తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ



బూర్జ: అయ్యవారిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: కొసమాలలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: నీలమణిదుర్గ కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు త్రినాథరావు



ఎల్.ఎన్.పేట: యంబరాంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి



పాతపట్నం: ఎస్సీ వీధిలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న వైస్ సర్పంచ్ మమత